భారత ఎన్నికల సంఘం

# పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు - 2026

# యానాం నియోజకవర్గం - 30

# పోలింగ్ అధికారులకు సూచనలు – సలహాలు

అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్, ఆర్.ఒ.సెల్ - XVII

యానాం

# పోలింగ్ అధికారులకు సూచనలు - సలహాలు
## అసెంబ్లీ ఎన్నికలు - 2026

- ఎన్నికల సక్రమ నిర్వహణ మనందరి బాధ్యత
- ఎన్నికల కార్యాలయం విజయానికి మీ తోడ్పాటు, చిత్త శుద్ధి, అంకిత భావం అత్యంత అవసరం.
- పోలింగ్ జరుగుతున్న సమయంలో మీరు ఎలాంటి భావోద్వేగాలకు లోనుగాకుండా చురుకుగా, మర్యాదగా, బాధ్యతాయుతంగా మరియు నిష్పక్షపాతంగా సమన్వయముతో ఎన్నిక నిర్వహించాలి.

**విభాగం - 1 పోలింగ్ తేదికి ముందు రోజు....**

- ప్రిసైడింగ్ అధికారి మరియు పోలింగ్ సిబ్బంది చేయవలసిన పనులు.
- పోలింగ్ తేదికి ముందు రోజు ఉదయం 10 గం॥లకు మీ డిస్ట్రిబ్యూటర్ సెంటర్ కు చేరుకొని నిర్ణీత కౌంటర్ నుండి మీయెక్క పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఎన్నికల సామాగ్రిని పొందండి.
- తీసుకున్న ఎన్నికల సామాగ్రిని, చెక్ లిస్టు ప్రకారం సరి చూసుకోవాలి.

**వీటిలో ముఖ్యమైనవి :**

- ఓటర్ల జాబితాలు EVM మరియు VVPAT లు మీ పోలింగ్ కేంద్రానికి సంబంధిచినవో, కావో చూసుకొని Marked Copy తో, ఇతర కాపీలు సరిపోతున్నాయా, లేదా నిర్ధారణ చేసుకోవాలి. CU ని ON చేసి తేది, సమయం, బ్యాటరీ పర్సంటేజ్, . అభ్యర్థుల సంఖ్య, CU నెంబరు చెక్ చేసుకోండి. BU లోని అభ్యర్థులు+నోటా ఎదురుగా ఉన్న నీలిరంగు బటన్స్ అన్‌మాస్క్ చేయబడి ఉండాలి. BU లోని THUMB WHEEL SWITCH పరిశీలించాలి.
- గ్రీన్ పేపర్ సీల్స్, పింక్ పేపర్ సీల్స్, స్పెషల్ టాగ్స్ అడ్రస్ టాగ్స్ సీరియల్ నంబర్స్ చెక్ చేసుకోండి, వాటి సీరియల్ నెంబర్ లను ఒక పుస్తకంలో నోట్ చేసుకోండి
- ఓటర్ల జాబితాలోని పేర్ల తొలగింపు, ASD (Absentee,Shifted, Dead) list, PB (Postal Ballet), CSV list, వంటివి ఏవైనా ఉన్నాయో లేదో చూసుకోండి
- టెండర్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ 20 ఇవ్వబడతాయి గమనించండి.
- ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల / ఎలక్షన్ ఏజెంట్ల నమూనా సంతకాల జిరాక్స్ కాపీలు ఉన్నాయో లేదో గమనించండి.
- స్టాట్యూటరీ ఫామ్స్, నాన్ స్టాట్యూటరీ ఫామ్స్, ఇతర కవర్లు, ఇండెలిబుల్ ఇంకు, స్వస్తిక్ గుర్తు గల రబ్బర్ స్టాంప్, డిస్టింగ్విష్ స్టాంప్, మెటల్ సీల్, బ్రెయిలీ బ్యాలెట్ ఫామ్స్ మరియు ఇతర సామాగ్రి ఉన్నాయో లేదో గమనించండి.
- పోలింగ్ తేదీకి ముందు రోజు మీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి మీకు సంబంధించిన ఎలక్షన్ మెటీరియల్ తీసుకొని మీ రూట్ కి సంబంధించిన వాహనంలో, సెక్టార్ ఆఫీసర్‌తో కలిసి మీరు మరియు మీ పోలింగ్ సిబ్బంది పోలింగ్ స్టేషన్ కు చేరుకోండి.
- మీ పోలింగ్ సిబ్బంది ఫోన్ నెంబర్లు, సెక్టార్ ఆఫీసర్ యొక్క ఫోన్ నెంబర్లు, పోలింగ్ కేంద్రం ఏర్పాట్లు చూసే సంబంధిత అధికారుల నెంబర్లు మరియు బూత్‌లెవెల్ ఆఫీసర్ నెంబరు తీసుకోవడం మరవద్దు.
- **మాక్ పోల్ సమయం వరకు BU మరియు VVPAT లను కనక్షన్లు ఇవ్వరాదు చెక్ చేయరాదు.** VVPAT KNOB Horizontal **గా ఉండాలి.** (Transportation Mode).

**పోలింగ్ కేంద్రానికి చేరిన తరువాత.......**

- పోలింగ్ ఏజెంట్స్ కు రేపు ఉదయం 5.30 ని॥లకు మాక్‌పోల్ ఉంటుందని దానికి తప్పని సరిగా హాజరు అవ్వాలని వారికి సమాచారం అందేటట్లు చూడాలి.
- ఓటర్ కంపార్ట్మెంట్, పోలింగ్ సిబ్బంది. ఏజెంట్ సీటింగ్ మొదలగునవి ఏర్పాటు చేసుకోవాలి. పోలింగ్ ఏజెంట్లను బ్యాలెట్ పేపర్ల లోని వారి అభ్యర్థుల క్రమంలో కుర్చొనే విధంగానూ పోలింగ్ కేంద్రంలోని ప్రవేశించే ఓటరు ముందుగా గుర్తించే విధంగానూ ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లో ఓటరు ఓటు వేసేటప్పుడు ఓటింగ్ ప్రక్రియ కనిపించకుండానూ ఏర్పాట్లుచేసుకోవాలి మరియు ఓటర్లు " క్యూ " లో రావటానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలి
- పోలింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది వారు విధులకు హాజరైనారా లేదా చూసుకొని సెక్టార్ అధికారికి వివరాలు తెలియజేయండి

---

***ముఖ్య గమనిక : దీనికి సమాంతరంగా ఎప్పటికప్పుడు నిర్ణీత సమయ పరిమితులకు లోబడి సంబంధిత సమాచారాన్ని ప్రిసైడింగ్ యాప్ ద్వారా అప్‌డేట్ చేయండి***

- పోలింగ్ గదిలో తగినంత వెలుతురు ఉందో లేదో చూసుకోవాలి. ఓటింగ్ కంపార్ట్‌మెంట్ కు దగ్గరగా ఉన్న కిటికీలు తలుపులు తెరిచి ఉండరాదు. గది లో రాజకీయ నాయకుల చిత్ర పటాలు ఉంటే తీసి భద్రపరచాలి.

- పోలింగ్ ఏరియా మరియు పోటీ చేయు అభ్యర్థులు జాబితా చిహ్నాలు కలిగిన ఫారం-7A పోస్టర్ లను అందరికి కనబడునట్లుగా ప్రదర్శించాలి మిగతా సమాచార పోస్టర్లను కూడా తగిన ప్రదేశంలో అతికించాలి.
- పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధి లో వివిధ పార్టీల బ్యానర్లు, జెండాలు, గోడల మీద రాతలు మరియు పోస్టర్స్ లేకుండా చేయాలి.
- పోలింగ్ గదిలో కర్రలు, రాళ్ళు, నీళ్ళ బిందెలు, గడ్డ పారలు ఉంచరాదు.
- BU మరియు VVPAT ప్యాట్‌లను ఓటింగ్ కంపార్ట్‌మెంటులో ఉంచాలి **(BU కి ఎడమ ప్రక్కనే VVPAT ఉంచాలి)** CU వరకు కేబుల్ తీసుకువచ్చి ఓటరు కాళ్ళకు తగలకుండా వైట్ ట్రాన్స్‌పరెంట్ టేప్ వేసి సిద్ధంగా ఉంచండి. మాక్ పోల్ వరకు **BU, CU, VVPAT లకు కనెక్షన్లు ఇవ్వవద్దు.**
- మరునాడు ఉదయం మాక్‌పోల్ సమయంలో ప్రశాంతంగా చేయుట నిమిత్తం మాక్‌పోల్ కు కావలసిన లక్క, బ్రాస్ సీలు, దారము, క్రొవ్వొత్తి, అగ్గిపెట్టె, స్టాంప్ ప్యాడ్, మాక్ పోల్ స్టాంప్, ట్యాగ్స్, సీల్స్ ఒక కవరులో ఏజెంట్స్ కు ఎడ్మిషన్ పాస్ లు, మాక్‌పోల్ సర్టిఫికెట్ ఉంచి ముందురోజే సిద్ధంగా ఉంచుకోవాలి.
- స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ, ఇతర కవర్లను వరుస క్రమం లో పెట్టుకొని సిద్ధం చేసుకోవాలి. కవర్లపై అడ్రస్‌లు, వివరాలు, మూడు పక్కల సీళ్ళు (సీళ్ళు వేయవలసిన కవర్లకు) వేసి సిద్ధంగా ఉంచుకోవాలి.
- ప్రిసైడింగ్ ఆఫీసర్ ఇతర పోలింగ్ ఆఫీసర్స్‌కు మాక్ పోలింగ్ సమయంలోనూ మరియు అసలు పోలింగ్ సమయంలోనూ వారు చేయవలసిన విధులను వివరించి దానికి సంబంధించిన మెటీరియల్ ను ముందురోజే వారికి పరిచయం చేయాలి.

<u>మరిచిపోకండి :</u>

- టెండర్ బ్యాలెట్ వెనుక భాగం కౌంటర్ ఫైల్ పై మరియు బ్యాలెట్ పేపర్ పై డిస్టింగ్విష్ మార్క్ చేయాలి(పార్లమెంట్ మరియు అసెంబ్లీ)
- CU, BU, VVPAT మరియు ఇతర సామాగ్రి మీ కస్టడీ లోనే ఉంచాలి. **CU, BU, VVPAT లను నేలపై ఉంచరాదు.**
- సంబంధం లేని ఇతర వ్యక్తులను పోలింగ్ స్టేషన్ లోనికి అనుమతించవద్దు.
- ఏజెంట్లు, ఇతర సిబ్బంది, సెల్ ఫోన్లు, వైర్ లెస్ ఫోన్ లు, కార్డు లెస్ ఫోన్‌లు, వీడియో కెమెరాలు తీసుకురావద్దు,
- VVPAT ను రవాణా చేసేటప్పుడు Transport (VVPAT KNOB HORIZONTAL) మోడ్ లో ఉంచాలి.
- **VVPAT పై భాగంలో గల సెన్సార్స్ పై ఫోకస్ లైటింగ్ పడకుండా జాగ్రత్త వహించాలి.**

**పోలింగ్ రోజున చేయవలసిన పనులు....**

- ఉదయం 5.30 ని.లకు పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది అందరూ సిద్ధంగా ఉండాలి.
- పోలింగ్ ఏజెంట్లుగా హాజరైన వారు మీ పోలింగ్ స్టేషన్ / నియోజకవర్గానికి చెందినవారో, కాదో నిర్ధారించుకోవాలి. వారి నుండి నియామక ఉత్తర్వులు Form - 10 తీసుకొని వాటిపై ఏజెంట్ల సంతకం చేయించి అడ్మిషన్ పాస్ ఇవ్వాలి. (ఏజెంట్ నియామక ఉత్తర్వులు పోటీ చేసే అభ్యర్థి / ఎన్నికల ఏజెంట్ సంతకంతో సరిచూసుకోండి) అసెంబ్లీ అభ్యర్థుల తరుపున ఒక అభ్యర్థికి ఒక్క ఏజెంట్ మాత్రమే పోలింగ్ కేంద్రంలోఉండేలా .చూసుకోవాలి
- ఒక పోలింగ్ ఏజెంటు ఇద్దరు రిలీవింగ్ ఏజెంట్స్ ఉండవచ్చు.
- పోలింగ్ ఏజెంట్లను ఓటింగ్ జరుగుతున్న సమయాలలో**మార్క్‌డ్ కాపీ గానీ, వరుస నెంబరుతో స్లిప్పులు గానీ బయటకు పంపరాదు.**
- ఏజెంట్లు సెల్ ఫోన్లు తీసుకు రాకూడదు. ఫోటోలు తీయరాదు. ఏవిధమైన ఎన్నికల నియమావళికి విరుద్ధమైన దుస్తులు గాని, కండువాలు గాని, టోపీలు గాని, బ్యాడ్జీలు గాని ధరించరాదు. వారు బయటకు వెళ్ళునప్పుడు Movement Sheet లో నమోదు చేయాలి మరియు వారి సంతకం తీసుకోవాలి.
- ఓటింగ్ యాత్రాన్ని సిద్ధం చేయాలి. ఉదయం గం. 5.30 లకు మాక్ పోల్ విధిగా నిర్వహించాలి. ఏజెంట్ల సమక్షంలో జరగాలి. ఒకవేళ ఏజెంట్లు రాకపోతే 15 నిమిషాలు వేచిచూసి పోలింగ్ సిబ్బంది తో మైక్రో అబ్జర్వర్ సమక్షంలో కనీసం 50 ఓట్లకు తగ్గకుండా (నోటాతో సహా ప్రతి అభ్యర్థికీ కనీసం ఒక ఓటు) మాక్ పోల్ సంబంధిత ఇ.వి.యం. ద్వారా ఈ క్రింది విధానంలో నిర్వహించాలి.

మాక్‌పోల్ నిర్వర్తించే విధానం....

- CU, BU మరియు VVPAT లను వాటి బాక్సుల నుండి బయటకు తీయండి.
- BU మరియు VVPAT లను ఓటింగ్ కంపార్ట్మెంట్ టేబుల్ పై ఉంచండి.
- కంట్రోల్ యూనిట్ (CU) 3వ పోలింగ్ అధికారి వద్ద టేబుల్ పై ఉంచండి.
- BU కేబుల్ ను VVPAT కి VVPAT కేబుల్ ను CU కనెక్ట్ చేయండి. **(BU-VVPAT-CU)** VVPAT KNOB VERTICAL గా ఉండాలి.
- CU Switch On చేసి, VVPAT లో స్వయం పరీక్షిత స్లిప్పులను చూడండి. ఇవి 7 ఉంటాయి.
- CU లో CLEAR బటన్ నొక్కండి (INVALID అని వస్తే **CRC (CLOSE-RESULT-CLEAR)** చేయండి)
- ప్రతి అభ్యర్థికి ఓట్లు సంఖ్య "0" గాన నిర్ధారించుకోండి. ఖాళీగా ఉన్న VVPAT లోని డ్రాప్ బాక్సును పోలింగ్ ఏజెంట్లకు చూపండి.
- ఒక పోలింగ్ అధికారి మరియు ఏజెంట్లు ఓటింగ్ కంపార్ట్మెంట్ వద్ద ఉండాలి.
- పోలింగ్ ఏజెంట్లకు తమ ఇష్ట ప్రకారం BU లో ప్రతి అభ్యర్థికి కనీసం ఒక ఓటు వేసేలా నీలి రంగు బటన్ నొక్కి VVPAT లో పేపర్ స్లిప్పుని చూడాలి. (7 సెకన్లు కనిపిస్తుంది గమనించమనండి)
- అభ్యర్థి వారీగా వేసిన ఓట్ల వివరాలను నమోదు చేసుకోండి. (ఒక షీటు ముందుగానే తయారుచేసుకొని ఉండాలి)
- మాక్‌పోల్ లో కనీసం 50 ఓట్లు వేయాలి. NOTA తో సహా (ఒక్కొక్క సారి 50 ఓట్లు మించివేసినా పర్వాలేదు తగ్గకూడదు)
- TOTAL బటన్ నొక్కి మొత్తం ఓట్లు సరిపోల్చుకొండి.
- CU లో CLOSE బటన్ నొక్కి తరువాత RESULT బటన్ నొక్కండి.
- కంట్రోల్ యూనిట్ (CU) ఫలితాన్ని నమోదు చేసిన ఓట్ల సంఖ్యతో సరిపోల్చుకోండి. CU లో CLEAR బటన్ నొక్కండి.
- కంట్రోల్ యూనిట్ (CU) ని స్విచాఫ్ చేయండి. VVPAT డ్రాప్ బాక్స్ నుండి పేపర్ స్లిప్పులను బయటికి తీయండి.
- CU ఫలితం మరియు VVPAT పేపర్ స్లిప్పుల ఫలితాలను సరిపోల్చుకోండి.
- మాక్‌పోల్ లో VVPAT పేపర్ స్లిప్పుల వెనుక రబ్బర్ స్టాంప్ తో "MOCK POLL SLIP" ముద్ర వేయండి.
- ఆ స్లిప్పులను ప్రత్యేకంగా అందజేసిన నల్లని పేపరు కవర్ లో పెట్టి ప్రిసైడింగ్ అధికారి సీలు వేయాలి.
- కవరు మీద ప్రిసైడింగ్ అధికారి, పోలింగ్ ఏజెంట్లు సంతకాలు చేయాలి.
- కవరు మీద VVPAT Paper Slips of Mock Poll అని రాసి, పోలింగ్ స్టేషను సంఖ్య, శాసన సభ నియోజక వర్గం సంఖ్య, పేరు, పోలింగ్ తేది రాయాలి.
- ఈ కవరును ప్రత్యేకమైన ప్లాస్టిక్ బాక్సులో ఉంచి, బాక్సును పింక్ పేపర్ సీల్ తో సీలు చేయాలి.
- ప్లాస్టిక్ బాక్సుపై పోలింగ్ స్టేషను సంఖ్య, పేరు, శాసన సభ నియోజక వర్గం సంఖ్య, మరియు పోలింగ్ తేది రాయాలి.
- పింక్ పేపర్ సీలుపై ప్రిసైడింగ్ అధికారి, పోలింగ్ ఏజెంట్లు సంతకాలు చేయాలి.
- కంట్రోల్ యూనిట్ ను గ్రీన్ పేపరు సీలు, స్పెషల్ టాగ్, అడ్రస్ టాగ్ లతో సీలు చేయాలి.
- VVPAT డ్రాప్ బాక్సును ఖాళీగా ఉన్నట్లు నిర్ధారించుకుని అడ్రస్ టాగ్ తో సీలు చేయాలి.
- మాక్ పోల్ జరిగే సమయంలో PST మరియు PET నమోదు చేయండి. తేడా ఏమైనా ఉంటే మాక్‌పోల్ సర్టిఫికెట్ లో నమోదు చేయాలి.
- వెంటనే మాక్‌పోల్ సర్టిఫికెట్ ను నిర్ణీత నమూనాలో రెండు కాపీలు తయారుచేసి హాజరైనా ఏజెంట్ల సంతకాలు తీసుకొని ఒక కాపీని సెక్టార్ అధికారికి అందజేయాలి. మరియు ఇంకొక కాపీని రిసెప్షన్ కేంద్రలో ప్రత్యేక కౌంటర్ లో అందజేయాలి.

**<u>గమనిక :</u> అసెంబ్లీ సంబంధిత కవర్లపై స్పెషల్ ట్యాగ్ లపై గ్రీన్ సీళ్ళపై అసెంబ్లీ ఏజెంట్లుతో సంతకాలు చేయించాలి.**

గమనిక : PST పోల్ స్టార్ట్ టైమ్, PET పోల్ ఎండ్ టైమ్

**పోలింగ్ ప్రారంభం జరిగే సమయంలో......**

- పోలింగ్ ఉదయం గం. 7.00 లకు ఖచ్చితంగా ప్రారంభించాలి.
  పోలింగ్ ఏజెంట్లకు పోలింగ్ ఆఫీసర్లకు రహస్య బ్యాలెట్ నిర్వహణ గూర్చి RPA ACT 1951 లోని సెక్షన్ 128 ని చదివి వినిపించాలి (ANNEXURE -1 లో 128 PrO HAND BOOK)

**ఎవరు ఏం చేయాలి..**

- **ప్రిసైడింగ్ అధికారి (Pr.O) :** పోలింగ్ స్టేషన్ కు ఇన్‌చార్జ్, సక్రమ నిర్వహణకు ఏర్పాట్లు, మిగిలిన వారికి తోడ్పాటు, పూర్తి నియంత్రణ PO's Dairy లోని వివిధ అంశాలు మరియు Annexures, Declarations, పోలింగ్ సమయంలో ఏర్పడే అసాధారణ సమస్యలపై అవగాహన కలిగి ఉంటారు.

**పోలింగ్ అధికారి - 1 (APO)**

- పోలింగ్ ప్రారంభానికి ముందు మార్క్‌డ్ కాపీని ఏజెంట్స్ కు చూపించాలి. PB, EDC, PROXY నమోదు ఉంటే వివరించాలి.
- ఓటరును ఓటరు లిస్టు లోని ఫోటోతో మరియు గుర్తింపు కార్డులోని ఫోటోతో పోల్చి చూడాలి. / అచ్చు తప్పులను పట్టించుకోరాదు.
- Marked Copy లో ఓటరు Male అయితే రెడ్ పెన్ తో diagonal గా మార్క్ చేయాలి.
- Female అయితే diagonal మార్క్ తో పాటు సీరియల్ నెంబర్ కు సున్నా చుట్టాలి.
- Third Gender అయితే diagonal మార్క్ తో పాటు సీరియల్ నెంబర్ చూట్టూ Star గీయాలి
- Marked Copy లోని ఓటరు సీరియల్ నెంబర్ ను సెకండ్ పోలింగ్ అధికారికి తెలియపరచాలి.
- ఓటరును EPIC కాని ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన గుర్తింపు కార్డులలో ఏదో ఒక గుర్తింపు కార్డు (ఫోటోతో కూడిన) పరిశీలించి ఓటు వేయుటకు అనుమతి ఇవ్వాలి. NRI ఓటరు అయితే వారి Original Passport గుర్తింపు కార్డుగా చూపిస్తారు.
- EPIC CARD ఉన్ననూ ఓటర్స్ లిస్టులో పేరు లేకపోతే ఓటు ఇవ్వరాదు. మార్క్‌డ్ కాపీలో PB, EDC, ఓటరు ఎదురుగా గుర్తించబడి ఉంటే వారు ఆ పోలింగ్ కేంద్రంలో ఓటు వేయుటకు అర్హత లేదు.

**పోలింగ్ అధికారి (PO) - 2**

- 17-A REGISTER Incharge, INDELIBLE INK, Incharge, VOTER SLIPS జారీ చేయు అధికారి.
- తరువాత ఎడమ చేతి చూపుడు వేలి పై INDELIBLE INK తో గుర్తు పెట్టాలి. (చూపుడు వేలు గోరు పై భాగం నుండి వేలియెక్క మొదటి జాయింట్ వరకు)
- Form 17A లో క్రమ సంఖ్య రాసి, ఓటరు సంతకం చేయించాలి. (ఎన్నికల కమీషన్ ప్రకారం సంతకం అంటే వారి పేరు వ్రాయడం) అలా పేరు వ్రాయలేని వారి ఎడమచేతి బొటన వేలు ముద్ర తీసుకోవాలి.
- 17A రిజిస్టర్ లో మొదటి ఓటరు నమోదుకు ముందు ఈ క్రింది వాక్యము రాసి సంతకం చేయాలి.

  **(TOAL IN THE CONTROL UNIT HAS BEEN CHECKED AND FOUND TO BE ZERO)**

| క్రమ సంఖ్య | Marked Copy లోని ఓటర్ క్రమ సంఖ్య | ఓటరు గుర్తింపు కార్డు/ఇతర గుర్తింపు కార్డు వివరాలు | ఓటరు సంతకం/ వేలుముద్ర | రిమార్కులు |
|---|---|---|---|---|

- Note : EPIC card అయితే EP అని రాస్తే సరిపోతుంది నెంబరు వేయనవసరం లేదు వేరే గుర్తింపు కార్డు అయితే ఆ కార్డ్ పేరు రాసి చివరి నాలుగు అంకెలు వేయాలి.
- ఓటరు స్లిప్ తయారుచేసి ఓటరుకు ఇవ్వాలి.

**పోలింగ్ అధికారి (PO) - 3**

- కంట్రోల్ యూనిట్ ఇన్‌చార్జ్, ఓటరు స్లిప్ తీసుకుని C.U. లోని బ్యాలెట్ బటన్ నొక్కి ఓటరును ఓటు వేయడానికి కంపార్ట్‌మెంట్‌లోనికి పంపుతారు
- 50 ఓటర్ స్లిప్స్ సీరియల్ వారీగా బండిల్ గా చేసుకొంటారు.
- ఎడమ చేతి చూపుడు వేలుకు ఇండిలిబుల్ ఇంక్ మరొక సారి సరిగ్గా ఉందో లేదో చూస్తారు.

ప్రతి 2 గంటలకు ఒకసారి సరిచూసుకోవల్సినవి :

**17A రిజిస్టర్, ఓటరు స్లిప్పులు, Total Button ద్వారా CU లో పోలైన ఓట్ల సంఖ్య.**

| | | | | |
|---|---|---|---|---|
| ఉదయం 9 గంటలకు | ఉదయం 11 గంటలకు | మధ్యాహ్నం 1 గంటలకు | మధ్యాహ్నం 3 గంటలకు | సాయంత్రం పోలింగు ముగిసే వరకు |

ఇలా ప్రతి 2 గంటలకొకసారి పోలైన పురుష, మహిళా, థర్డ్ జెండర్ ఓట్లను నమోదు చేయాలి.

**పోలింగ్ కంపార్ట్‌మెంట్ లోకి ప్రిసైండింగ్ అధికారికి వెళ్ళే అవకాశం ఉన్న సందర్భాలు.**

- ▶ BU పనిచేయనప్పుడు
- ▶ BU / VVPAT ను ట్యాంపరింగ్ చేసేందుకు ఓటర్ ప్రయత్నిస్తున్నప్పుడు.
- ▶ BU పై పేపర్లు అతికించేందుకు ఓటరు ప్రయత్నిస్తున్నప్పుడు.
- ▶ పోలింగ్ బూత్ లోపల ఎక్కువ సేపు ఓటరు ఉన్నప్పుడు, టెస్ట్ ఓట్ నిర్వర్తించే సందర్భంలో

గమనిక : ప్రిసైడింగ్ అధికారి ఏజెంట్లతో మాత్రమే కంపార్ట్మెంట్లోకి ప్రవేశించాలి.

**REPLACEMENT OF CU/BU/VVPAT**

**1. మాక్‌పోల్ సమయంలో**

- ▶ CU, BU మరియు VVPAT లో దేనిలో లోపం వస్తే ఆ యూనిట్ ను మాత్రమే మార్చండి మరియు మాక్ పోల్ కొనసాగించండి. డిక్లరేషన్ పార్ట్-1 & IV నింపండి.

**2. వాస్తవ పోలింగ్ సమయంలో**

- ▶ CU/BU లలో లోపం వచ్చినా - CU, BU మరియు VVPAT యొక్క పూర్తి సెట్ ని మార్చండి, ఒక్క ఓటుతో NOTA తో సహా మాక్ పోల్ నిర్వహించండి.
- ▶ ప్రతి అభ్యర్థికి 1 ఓటు వేయడం ద్వారా.. – డిక్లరేషన్ పార్ట్ –1 & IV నింపండి.
- ▶ CU లో బ్యాటరీ పర్సంటేజ్ తగ్గితే – CU బ్యాటరీ మార్చండి – నో మాక్ పోల్ – ఇది PRO పార్ట్ – 2 లో రాయాలి
- ▶ VVPAT లో లోపం వస్తే–VVPAT ను మాత్రమే మార్చండి–మాక్ పోల్ నిర్వహించనవసరం లేదు – డిక్లరేషన్ పార్ట్ – 5 నింపాలి
- ▶ VVPAT లోని బ్యాటరీ లోపం – VVPAT బ్యాటరీని మారిస్తే సరిపోతుంది. Part - IV and Part - V, Pro's Report Sector Officer కు ఇవ్వాలి.

**<u>పోలింగ్ జరుగుతున్న సమయంలో అసాధారణమైన సమస్యలు తలెత్తవచ్చు. అవి,</u>**

**టెండర్డ్ ఓటు (From-17B)**

- ▶ తన ఓటు ఇంకొకరు ముందుగానే వేశారని, తాను తిరిగి ఓటు వేస్తానని ఓటర్ వస్తే.
- ▶ వచ్చిన వ్యక్తి నిజమైన ఓటర్ అని భావించినప్పుడు అతనికి టెండర్ బ్యాలెట్ ఇవ్వాలి. దాని వెనుక పోలింగ్ కేంద్రం డిస్టిగ్విష్ మార్క్ స్టాంపు వేసి ఉండాలి.
- ▶ దీని పై ప్రిసైడింగ్ అధికారి సంతకం చేయాలి. దీనిని ఫారం – 17(B) లో నమోదు చేయాలి. **17C** ఐటమ్ 9 లో నమోదు చేయాలి.
- ▶ టెండర్ ఓట్లను ప్రత్యేకంగా ఉంచిన కవర్స్ లో పెట్టాలి.

**గమనిక : టెండర్ ఓటు 17 A రిజిస్టర్ లో నమోదు చేయరాదు.**

**చాలెంజ్డ్ ఓటు (Form-14)**

- ▶ పోలింగ్ ఏజెంట్ ఓటు వేయుటకు వచ్చిన ఏవ్యక్తికైనా ఓటర్ కాదని భావించిన ఎడల చాలెంజ్ చేయవచ్చును.
- ▶ పోలింగ్ ఏజెంట్ దగ్గర చాలెంజ్ రుసుము రూ 2/– తీసుకుని రశీదు ఇవ్వాలి.
- ▶ ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ ఏజెంట్ వాదనను, ఓటర్ వాదనలను గురించి నిజనిజాలు తెలుసుకొనుటకు గుర్తింపు అధికారిని, ఇతర ఓటర్లను అడిగి స్పష్టంగా నిర్ధారణ అయితేనే అతడిని ఓటర్‌గా పరిగణించాలి, ఓటు వేయడానికి అనుమతించాలి, లేకపోతే స్థానిక పోలీసుకు అప్పగించాలి. ఏజెంట్ యొక్క చాలెంజ్ రుజువైన యెడల తిరిగి**రూ. 2/-** ఇవ్వాలి.
- ▶ చాలెంజ్డ్ ఓటు వేసే వ్యక్తి యొక్క పేరు, చిరునామాను ఫారం **14** లో నమోదుచేయాలి

**టెస్ట్ ఓటు (49 MA)**

- VVPAT లో ఓటర్ తన ఓటు వేసిన తరువాత ప్రింటర్ లో నుండి వెలువడిన పేపర్ స్లిప్ లో అభ్యర్థి పేరు/గుర్తు తను వేసిన వ్యక్తికి పడలేదని ఆరోపించినట్లయితే Rule 49MA కింద తను టెస్ట్ ఓటును కోరవచ్చు
- ఆ ఓటర్ ను తప్పుడు డిక్లరేషన్ ఇచ్చినట్లయితే కలిగే ఫలితం వివరములతో హెచ్చరించి, అతడి నుండి లిఖితపూర్వక డిక్లరేషన్ తీసుకోవాలి.
- ఫారం-17A లో రెండవ ఎంట్రీని చేసి పోలింగ్ ఏజెంట్ సమక్షం లో ఓటర్ ను ఓటింగ్ యంత్రం లో టెస్ట్ ఓటు నమోదు చేయటానికి అనుమతించాలి. ఆరోపణ వాస్తవం అయితే RO కి వాస్తవాన్ని తెలియచేసి పోలింగ్ ఆపాలి.
- ఒకవేళ ఆరోపణ తప్పు అయితే ఫారం – 17A లో ఆ ఓటర్ కు సంబంధించిన రెండవ ఎంట్రీ కి ఎదురుగా ఏ అభ్యర్థి పక్షాన టెస్ట్ ఓటు వేయబడిందో ఆ అభ్యర్థి పేరు, సీరియల్ నెంబర్ నమోదు చేసి ఓటర్ సంతకాన్ని లేదా వేలిముద్రను తీసుకోవాలి వెంటనే అతన్ని పోలీస్ వారికి అప్పగించాలి. **17C** ఐటమ్ 5 లో నమోదు చేయాలి.

**ఓటు వేయనని నిర్ణయించుకున్న ఓటర్లు (49 O)**

- ఒకవేళ 17A రిజిస్టర్ లో నమోదు చేసి సంతకం చేసిన తరువాత ఓటు వేయకూడదని ఓటరు నిర్ణయించుకున్నట్లయితే అందులో 17A లోని Remarks కాలమ్ లో ఓటు వేయడానికి నిరాకరిస్తున్నాను. **(Refused to Vote)** అని రాయండి. – మీ సంతకాన్ని చేయండి.
- 17C ఐటమ్ 3 లో నమోదు చేయాలి. **(49 O)** ఓటు వేయకుండా వదిలేశారు/ఓటు వేయడానికి నిరాకరించారు)
- 17A లో సీరియల్ నెంబరును మార్చవద్దు.
- ఓటర్ స్లిప్ జారీ చేసిన తర్వాత ఓటు వేయకూడదని ఓటర్లు నిర్ణయించుకుంటే – ఓటర్ స్లిప్పు రద్దు చేయండి – వెనుకవైపు Refused to vote అని రాసి రెగ్యులర్ స్లిప్పులతో ఉంచండి.
- **ఒకవేళ పోలింగ్ రోజు చివరి ఓటరు CU లో బ్యాలెట్ ఇచ్చిన తరువాత ఓటు వేయడానికిక నిరాకరిస్తే అప్పుడు CU స్విచ్ ఆఫ్ చేయండి. వివిప్యాట్ డిస్ కనెక్ట్ చేయండి మరియు తరువాత CU ని SWITCH ON చేయండి. (ఇవ్వబడిన బ్యాలెట్ క్యాన్సిల్ అవుతుంది) లేని పక్షంలో CLOSE బటన్ పనిచేయదు.**
- బ్యాలెట్ యూనిట్ లో చివరి బటన్ నోటా NOTA (NONE OF THE ABOVE) ఉంటుంది. ఓటర్ ఎవరికీ ఓటు వేయటానికి ఇష్టపడకపోతే NOTA ఉందని తెలియజేయాలి. ఓటరు ను బలవంతం పెట్టరాదు.

**ప్రిసైడింగ్ అధికారి ఓటరు యొక్క ఓటు నిరాకరణ (49 M)**

- ఓటరు ఓటు గోప్యతను ఉల్లంఘిస్తే అప్పుడు ప్రిసైడింగ్ అధికారి ఓటరు యొక్క ఓటు నిరాకరిస్తాడు.
- ప్రిసైడింగ్ అధికారి హెచ్చరికలు జారీ చేసిన తర్వాత కూడా ఓటరు ఓటు యొక్క గోప్యతను ఉల్లంగిస్తే ఓటరును ఓటు వేయుటకు అనుమతించరు.
- ఎన్నికల నియమావళి 1961, యొక్క రూల్ 49 M కింద ఓటు వేయడానికి ఓటరును అనుమతించరు.
- అప్పటికే ఓటరు స్లిప్ జారీ చేసి ఉంటే అతని పేరు 17A నందు నమోదుచేసి VOTING PROCEDURE HAS BEEN VIOLATED. అని రాసి ఓటు రద్దు చేయాలి. 17C ఐటమ్ 4 లో నమోదు చేయాలి.

**VOTING BY BLIND AND INFIRM VOTERS :**

- BLIND ఓటరుకు BU లో ఎడమవైపు చివర బ్రెయిలీ లిపి లో అభ్యర్థుల వరుస నెంబర్లు ఉంటాయని తెలియజేయాలి. పోలింగ్ మెటీరియల్ లో ఇచ్చిన బ్రెయిలీ లిపి లో ఉన్న బ్యాలెట్ ని వారికి అందజేయాలి.
- ఓటరు భౌతికంగా ఓటింగ్ ప్రక్రియ చేయలేకపోతే కంపానియన్ ని అనుమతించండి.
- ఒక వేళ ఓటరు BU బటన్ లను బాగా ప్రెస్ చేయగలిగితే, కంపానియన్ ని కంపార్ట్మెంట్ వరకు అనుమతించండి. కాని కంపార్ట్మెంట్ లోపలకు కాదు. ఓటు వేయలేని పరిస్థితి ఓటరుకు ఉంటే కంపానియన్ ని కంపార్ట్మెంట్ లోపలకు అనుమతించండి. గమనిక : **కంపార్ట్మెంట్ లోకి వెళ్ళని కంపానియన్ పేరు 14A లో నమోదు చేయనవసరం లేదు.**
- కంపానియన్ 18 సంవత్సరాలు కంటే ఎక్కువ వయస్సు కలిగి ఉండాలి మరియు EPIC ను కలిగి ఉండాలి. లేదా ప్రత్యామ్నాయ ఐడి కలిగి ఉండాలి. అలాగే తప్పనిసరిగా అతని వద్ద డిక్లరేషన్ తీసుకోవాలి.
- **ఒక వ్యక్తి ఒకరి కంటే ఎక్కువ మంది ఓటర్లకు కంపానియన్ గా వ్యవహరించడానికి అనుమతిలేదు.**

- 17A లో కంపానియన్ ను ఉపయోగించి ఓటు వేసిన ఓటర్ల జాబితాను రాయండి. **14A** లో నమోదు చేయాలి.
- **కంపానీయన్ కి కుడిచేతి చూపుడు వేలుపై సిరా మార్క్ పెట్టండి.**

**గమనిక : కంపానియన్ గా పోలింగ్ ఏజెంట్ గాని, ఎన్నికల అధికారికి గానీ అనుమతి లేదు.**

**VOTING BY PROXY FOR CSV :**

- CSV (Classified Service Voter) లిస్ట్ Marked Copy కాపీతో పాటు ప్రత్యేకంగా ఇవ్వబడుతుంది. దేశ రక్షణలో ఉన్న సైనికులను Classified Service Voter అంటారు. వారి తరుపున వారి ఓటు వేయటానికి అనుమతి ఇచ్చిన వారిని Proxy ఓటర్ అంటారు
- వారిని ఓటు వేసేందుకు అనుమతించండి మరియు Proxy కి **ఎడమ చేతి మధ్య వేలిపై** చెరగని సిరా వేయండి.

**ASD LIST (ABSENTEE, SHIFTED, DEAD) లోని ఓటరు వస్తే**

- మనకి ఇవ్వబడిన **ASD List** 13A లోని ఓటరు వస్తే అతని Epic Card గాని, ఎన్నికల కమీషన్ సూచించిన ఫోటోతో కూడిన ఏదైనా గుర్తింపు కార్డు కానీ, తీసుకువస్తే దాన్ని పరిశీలించి ఆ ఓటరు వివరాలు పోలింగ్ ఏజెంట్స్ కు చెప్పి 17ఎ రిజిష్టర్ లో సంతకము మరియు వేలు ముద్రను (రెండునూ) తీసుకోవాలి. ఆ ఓటరును Videography & Photography తీయాలి. Annexure 14 లో వివరాలను నమోదు చేయాలి.

**AGE DECLARATION**: ఓటరు వయస్సు పై మీకు ఏవైనా సందేహాలుంటే అనుబంధం-15లో వయుస్సు డిక్లరేషన్ తీసుకోండి.

- **వయస్సు గురించి డిక్లరేషన్ పొందిన ఓటర్ల జాబితాను రాయండి.**
- అనుబంధం-16 లో ఓటర్లకు ఇచ్చిన పార్ట్-1 డిక్లరేషన్ అనుమతించబడిన వారి కోసం, పార్ట్-2 డిక్లరేషన్ ఇవ్వడానికి నిరాకరించబడిన వారికోసం

**ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఓటు వేయడం (EDC) :**

- సాధారణ ఫస్ట్ ట్రైనింగ్ లో ఫారం 12లో పోస్టల్ బ్యాలెట్ కు ధరఖాస్తు చేసుకోవాలి
- మీ ఎలక్షన్ డ్యూటీ ఒకే AC (అసెంబ్లీ నియోజక వర్గం) లో ఉంటే ఫారం 12Aలో EDC కి ధరఖాస్తు చేసుకోవాలి **EDC** ఓటింగ్ 12B ద్వారా **EDC** ఇవ్వబడుతుంది.
- మార్క్డ్ కాపీ యొక్క చివరి పేరు తరువాత EDC ఓటరు పేరు రాయాలి. 12B లో వారి సంతకం తీసుకోవాలి.
- ఓటరు జాబితా లో EDC మరియు పేరు నెంబరు/పార్ట్ నెంబరు/ఎసి నెంబరు వంటి వివరాలను రాయండి. ఓటు వేసేందుకు అనుమతించండి. 17A లో రెండవ కాలమ్ లో ఓటరు SL No/పార్ట్ నెంబరు /AC నెంబరు రాయండి. (ఉదా. 625/32/105)
- EDC (Male & Female) ని PO డైరిలో మరియు 17C లో కూడా నమోదుచేయాలి.

**విభాగం - 3 : పోలింగ్ ముగింపు సమయంలో**

- పోలింగ్ ముగింపు సమయానికి 15 నిమిషాల ముందు పోలింగ్ ఇంకా 15 నిమిషాల్లో ముగుస్తుంది అని పోలింగ్ కేంద్రం బయటకు వచ్చి ప్రకటించాలి.
- ప్రిసైడింగ్ అధికారి ఆధ్వర్యంలో క్యాంపస్ లోపల ఉన్న ఓటర్లుకు ప్రిసైడింగ్ అధికారి ముందుగానే తయారుచేసుకొన్న స్లిప్పులు జారీ చేయండి.
- లైన్లో ఉన్న చివరి ఓటరుకు సీరియల్ నెంబరు 1 స్లిప్ ఇచ్చి APO దగ్గర ఉన్న ఓటరుకు చివరి నెంబరు ఇవ్వాలి. చివరి ఓటరుకు ఇచ్చే స్లిప్పు దగ్గర ఎరుపు గీత మీ సంతకం తేది, సమయం వేయాలి.
- ఓటర్లందరూ ఓటు వేసిన తరువాతCLOSE బటన్ నొక్కండి, TOTAL బటన్ నొక్కి CU లో పోలయిన ఓట్లు సంఖ్య 17C లో నమోదు చేయాలి.
- CU స్విచ్ ఆఫ్ చేయండి.CU-VVPAT-BU ని డిస్ కనెక్ట్ చేయండి.POLL STARTING TIME మరియు POLL END TIME నోట్ చేసుకోవాలి.
- 17A రిజిష్టర్ లో చివరి ఓటరు దగ్గర The Serial Number of Last entry in Form 17A is_____ అని వ్రాసి ప్రిసైడింగ్ అధికారి మరియు ఏజెంట్లు సంతకాలు తీసుకోవాలి.
- 17C ఫారంలో పోలైన ఓట్లు వివరాలను నమోదు చేసి ఏజెంట్ల సంతకాలను తీసుకొని, ఏజెంట్లందరికీ 17C సప్లై చేయండి
- ఏజెంట్స్ సమక్షంలో VVPAT లోని బ్యాటరీలను తొలగించి కవర్స్‌లో ఉంచాలి.

**ఇ.వి.ఎమ్. సీలింగ్...**

- క్యారియింగ్ కేసుల్లో CU, BU, VVPAT ఉంచి అడ్రసు ట్యాగ్ లతో సీల్ చేసి ఏజెంట్ల సంతకాలు తీసుకోండి. ఇది కీలకమైనది కావున తగు జాగ్రత్తతో చేయాలి.

**ఎన్నికల పత్రాల సీలింగ్....**

కొన్ని ఫారాలు ఖాళీగా (సమాచారం నింపవలసిలేనప్పుడు) ఇవ్వవలసినపుడు ఆఫారం పైన మరియు కవర్ పైన NIL అని వ్రాసి Pr.O సంతకం చేయాలి. చివరగా మీతో ఉన్న ఎలక్షన్ మెటీరియల్ అంతా సంబంధిత రిసెప్షన్ సెంటర్ లో అప్పగించి రశీదు పొందండి

**గుర్తించుకోండి**

ఈ క్రింది విషయాలలో జాగ్రత్త వహించండి.

1 ఉదయం 5.30 ని॥లకు MOCK POLL ను కనీసం 50 ఓట్లతో నిర్వహించాలి.

2. MOCK POLL స్లిప్పులను VVPAT నుండి తీయడం మర్చిపోవద్దు

3. MOCK POLL రిజల్ట్‌ను సరిపోల్చిన తరువాత CLEAR (CRC) చేయడం మర్చిపోవద్దు

4. MOCK POLL రిజల్ట్‌ను CLEAR చేశాక CU లోని RESULT SECTION గ్రీన్ పేపర్ సీలుతో, మరియు SPECIAL TAG తో సీల్ చేయడం మర్చిపోవద్దు

5. అసలు పోలింగ్ సమయంలో VVPAT ను మార్చినప్పుడు MOCK POLL నిర్వహించనవసరంలేదు.

6. MOCK POLL తరువాత ఖాళీ VVPAT DROP BOX ను సీల్ చేయాలి.

7. ACTUAL POLL కి ముందు MOCK POLL CERTIFICATE ను తయారు చేయాలి. పోలింగ్ ముగిసిన తరువాతCU లోని CLOSE బటన్ నొక్కాలి.

8. పోలింగ్ ముగిసిన తరువాత VVPAT లోని బ్యాటరీని తీయడం మర్చిపోవద్దు. (పోలింగ్ ఏజెంట్ సమక్షంలో)

9. ఏజంట్లకు 17C ఇవ్వాలి. ఏజెంట్లకు పోలింగ్ సంబంధిత సీల్స్ ట్యాగ్స్ కవర్లపై సంతకాలకు అవకాశం ఇవ్వాలి. వివిధ సందర్భాలలో వేసే లక్క సీళ్ళకు వారికి కూడా వారి మెటల్ సీల్ వేసుకోనే అవకాశం ఇవ్వాలి.

10. ఓటరుకు ఎడమ చూపుడువేలు లేని పక్షంలో ఎడమ చేతిపైని ఇతర వేలుపైన ఇంకుమార్కు పెట్టవచ్చు. ఎడమచేతికి వేళ్లు లేని సందర్భంలో కుడిచేతి చూపుడువేలు పైనా చూపుడు వేలు లేక పోతే ఇతర వేళ్ళ పైనైనా ఇంకు పెట్టవచ్చు.

11. ఎడమచేతి బొటన వేలుముద్ర వేయలేని వారికి కుడిచేతి బొటన వేలు ముద్ర తీసుకోవచ్చు. చేతులు ఉపయోగించలేని పక్షంలో సహాయకుని సంతకం గానీ వేలుముద్రగాని తీసుకోవచ్చు.

12. CU, BU, VVPAT REPLACE చేసినా – POWER PACK మార్చినా PO రిపోర్ట్స్ పై సెక్టార్ ఆఫీసర్ సంతకాలు తీసుకోవాలి.

# Assembly Elections - 2026

**I. EVM Papers Cover (White) un sealed**

1. 17C (un sealed). Parliament & Assembly
2. Pr. O Report - 1 (Mock Poll Certificate) Part-II & Part-III (un sealed) Parliament & Assembly
3. Black Cover Containing Mock Poll VVPAT slips (Sealed) Parliament & Assembly

**II. Scrutiny Cover (White) un sealed**

1. Pr. O Dairy (un sealed)
2. 17 A Register (sealed)
3. Visit. sheet (un sealed)
4. 14A companions list - (un sealed)

**III. Statutory Cover (White).**

1. Marked Copy to Electoral Roll and list of CSVs (If any) (Sealed)
2. Voter Slips (Sealed) Parliament & Assembly
3. Unused tendered Ballot Papers. (Sealed) Parliament & Assembly
4. Used tendered Ballot papers and 17B list (Sealed) Parliament & Assembly
5. Challenged votes list form 14 (Sealed)

**IV. Non - Statutory Cover (Yellow)**

1. Other than marked copy - Electoral vote
2. Polling agents appointment in Form 10
3. EDC - 12 B
4. Pr.O Declarations, Parliament & Assembly
5. Receipt Book of challenged votes.
6. Age declarations.
7. Unused and damaged Paper Seals and unused damaged Special Tags.
8. Unused voter slips.
9. Declarations of age
10. Declaration under 49 MA (Test votes)
11. Declaration by elector in ASD list.
12. SHO complaint letter

**V. Brown cover.**

1. Pr.O hand book, EVM Manual
2. Unused indelible ink set
3. Used stamp pad

**VI. Brown cover.**

1. All other Items.

ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు మీ దగ్గర పోలింగ్ నిర్వాహణ సంబంధిత సమాచారం ఒక నోట్ బుక్‌లో రాసుకోవాలి. ఎన్నికల కమీషన్ సంబంధిత అధికారులు మీ నుండి మీ పోలింగ్ కేంద్రం ఎన్నికల విధానంపై వివరణ కోరినప్పుడు మీరు సమాచారం ఇవ్వడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి.

---

ఎలక్షన్ నియమాలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. గమనించగలరు. పై సూచనలు సలహాలు ఎన్నికల నిర్వహణ సులభతరం చేయడానికి మాత్రమే ఇది ప్రామాణికం కాదు. పూర్తి సమగ్ర సమాచారం మరియు సందేహ నివృత్తి కోసం PO's Hand Book చూడగలరు.

---

**Assembly Level Master Trainers, Yanam - RO Cell, Yanam**

# అసెంబ్లీ ఎన్నికలు - 2026

AC Name / No.........................................................

RO Name / No.........................................................

SO Name / No.........................................................

ASO Name / No.........................................................

P.O Name / No.........................................................

P.O 1 Name / No.........................................................

P.O 2 Name / No.........................................................

P.O 3 Name / No.........................................................

| ASSEMBLY | | |
|---|---|---|
| BU No. | 1 | |
| | 2 | |
| CU No. | 1 | |
| | 2 | |
| VVPAT | 1 | |
| | 2 | |

| ASSEMBLY | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| Type of Material | Supplied | | | Used | | | Un Used | | |
| | From | To | Total | From | To | Total | From | To | Total |
| Green Paper Seal | | | | | | | | | |
| Pink Paper Seal | | | | | | | | | |
| Special Tags | | | | | | | | | |
| Address Tags | | | | | | | | | |
| Tender ballot papers | | | | | | | | | |

| Type of Material | Damages if any | | |
|---|---|---|---|
| | From | To | Total |
| Green Paper Seal | | | |
| Pink Paper Seal | | | |
| Special Tags | | | |
| Address Tags | | | |
| Tender ballot papers | | | |

| Allotted to total voters | Male | Female | 3rd Gender | Total | % |
|---|---|---|---|---|---|
| Polled votes 7 AM to 9 AM | | | | | |
| 9 AM to 11 AM | | | | | |
| 11 AM to 1 PM | | | | | |
| 1 PM to 3 PM | | | | | |
| 3 PM to Till end | | | | | |
| TOTAL | | | | | |
| As per 17A | | | | | |
| As per CU | — | — | — | | |

17 C - Must be Tallied
Col. No. 6 = Col. No. 2 - 3 - 4

Assembly Level
Master Trainers Team
R.O. Cell, Yanam

# అసెంబ్లీ ఎన్నికలు - 2026

తేది : 09-04-2026

సమయం : ఉదయం గం॥ 5-30 ని॥

## MOCK POLL TALLY SHEET

### Assembly Elections - 2026

| S.No. | Name of the Candidate | Symbol | Votes Polled | | | | | | | Total | Talled / Not |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | |
| 2 | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | |
| 3 | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | |
| 4 | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | |
| 5 | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | |
| 6 | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | |
| 7 | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | |
| 8 | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | |
| 9 | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | |
| 10 | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | |
| 11 | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | |
| 12 | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | |
| 13 | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | |
| 14 | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | |
| | | | | | | | | | Total | | |

| Signatures of the Polling Agents | | Signatures of the Polling Officers | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |